ఉరేసుకున్న రైతన్న వరేసుకుంటున్నడు
కారు గుర్తుకే నా ఓటంటున్నడు

పదేండ్లలో కనపడని కరువు
ఎదురుసూడకుండా దక్కే ఎరువు

కళకళలాడుతుండే ఊరి చెరువు
అన్నదాతకు ప్రభుత్వమే ఆదరువు

రైతుబంధుతో అవసరం లేకపాయె అరువు
అప్పుల పాలుగాకుండా నిలిచే పరువు

- అనిమేశ్

**91827 77222**

హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు, ఫొటో పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

• దారికాచిన భయం



ఈ చిత్తరువు చూశారుగా! నిర్మానుష్యంగా, నిర్జీవంగా కనిపిస్తున్న ఈ ప్రాంతం హైదరాబాద్‌లోని ఉప్పల్-నాగోల్ మధ్య వస్తుంది. ఉప్పల్ భగాయత్‌గా పేరున్న ఈ ఏరియా మూసీ ఒడ్డున గడ్డి పొలాలతో, ముండ్ల చెట్లతో నిండి ఉండేది. ఎక్కడెక్కడి నుంచో చెత్తాచెదారం అంతా తెచ్చి ఇక్కడ డంప్ చేసేవాళ్లు. చీకటి పడే వేళకు ఆకతాయిలకు అడ్డాగా మారుతుండేది. సాయంత్రాలు ఇటు రావాలంటేనే ప్రజలు భయపడేవాళ్లు. ఈ ప్రాంతాన్ని ఎంత త్వరగా దాటివేస్తే అంత మంచిదని అక్కడికి రాగానే వేగం పెంచేవాళ్లు.

• మనసు దోచే ఆరామం



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక... హైదరాబాద్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నది బీఆర్ఎస్ సర్కారు. హైదరాబాద్ నగరపాలక సంస్థ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో ఇదే ప్రాంతంలోని ఏడున్నర ఎకరాల స్థలంలో శిల్పారామాన్ని నెలకొల్పింది. పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించేలా బొమ్మలు, చేనేత కళలకు సంబంధించిన స్టాళ్లు, పిల్లలు, పెద్దలకు ఆటవిడుపు కల్పించేలా చూడముచ్చటగా పార్కును తీర్చిదిద్దారు. ఐటీ కారిడార్‌కే పరిమితమైన శిల్పారామం సంబురాన్ని, నగరం తూర్పు వాకిలికి తీసుకువచ్చింది.

▪ యార్కర్




## సుర్కువడ్డదా.. బిడ్డా..

ఏం అవ్వా గుర్తు పట్టినవా..?
నువ్వేమన్నా మాకు నెలనెలా
పింఛన్ ఇచ్చే మా కేసీఆర్ వా..
లేకపోతే ఊకె పలకరిచ్చే హరీశ్‌రావ్‌వా..
కేటీఆర్‌వా?
గుర్తుపట్టనీకి...
ఏందో చెప్పు
ఏం లేదవ్వ..
ఏమోయ్ పీఏ
ఈడ వర్కవుట్ కాదుగానీ
ఇంకో ఇంటికి పోదాం పా

*ఏం తాత.. మంచిగున్నవా?*
*నన్ను గుర్తుపట్టినవా?*
*ఆ ఎందుకు గుర్తుపట్టలే*
*మొన్ననే కంటివెలుగుల*
*చూయించుకున్న... బందవస్తు*
*అద్దాలిచ్చిన్రు..*
*కండ్లు తేట్‌గనే కనవడ్తున్నయ్*
*నువ్వు గా పతిపక్షపోడివి గదా?!*
*అవునే...*
*ఏంది చానా దినాలకు గిటచ్చినవ్..*
*ఏం లేదే...*
*ఈడగూడ మన కతల్ నడ్వయ్...*
*ఇంకో చోటుకు పోదాం పా పీఏ..*

ఏం దేవక్క ఇంకా బీడీలు
చేస్తనే ఉన్నవా?
అయ్యో ఇంట్లకు ఎట్ల ఎల్తున్నది?
ఆ.. నాకేమైంది.. నెలనెలా
కేసీఆర్ సార్ 2వేల పింఛన్ ఇత్తుండు..
అప్పుడప్పుడు టైంపాస్‌కు బీడీలు చుడితే
ఓ వెయ్యి అత్తున్నయ్
ముందటి కంటే బాగనే ఉన్నగానీ
ఏంది మస్తొద్దులకు కనిపించిన్రు...
ఏం ముచ్చట...
ఏం లేదు దేవక్కా...
పీఏ ఇక్కడ కూడ మన చాట్ల తౌడేగానీ
ఇంకొకరిని పలుకరిద్దాం పా...

*ఏం ఎల్లన్నా ఎవుసం ఎట్లున్నదే...*
*ఏందో నారాజ్ గున్నవ్...*
*ఏయ్ నేనెందుకు నారాజ్‌గున్ననే*
*మొన్ననే రుణమాఫీ అయ్యింది*
*పెట్టుబడి అచ్చింది...*
*పుల్లుగ నీళ్లు, కరంటు ఉండనే ఉండె*
*వడ్లు పుట్లకు పుట్లు*
*పండుతనే ఉండె...*
*ఇంక నారాజ్‌గ ఎందుకుంటనే...*
*నువ్వేంది బగ్గ రోజులకూ...*
*ఏం లేదు ఎల్లన్నా...*
*పీఏ.. ఇగపా*
*ఇంకొకర్ని తగులుకుందాం...*

సార్ ఒక మాట చెప్తా ఏమనుకోరుగదా
చెప్పు పీఏ.. నువ్వు నా నమ్మిన బంటువు
సార్.. మీరు ఈ ఊరేగాదు
రాష్ట్రంల ఏ ఊరు పోయినా..
ఏ ఇంటికి పోయినా మీకు
గిసోంటి సుర్కులే తగుల్తయ్
హనుమాన్ గుడి లేని ఊరు లేదు
కేసీఆర్ పథకాలు అందని ఇల్లులేదు

-రాజు అతికం
94400 12834

ద లీడర్..



# అందరి వారేగా కాంతారావు

## పినపాక ప్రజలు పిలిస్తే పలికే నేత

ఎవరికి ఏ ఆపద వచ్చినా తానున్నానంటూ ముందుకు వస్తున్నారు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటున్నారు. గోదావరి వరదలొస్తే రోజుల తరబడి ఆశ్రయం కల్పించారు. వందలాది మంది వృద్ధులకు వెలుగులు ప్రసాదించారు. కరోనా వేళ.. వేలాది మందికి నిత్యావసరాలు అందజేశారు. ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించారు. నిరుద్యోగ యువతకు ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తూ పినపాక సేవకుడిగా అందరి మన్ననలు పొందుతున్నారు.

• ప్రజలతో మమేకం..

కుమ్రంభీం వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని రేగా కాంతారావు రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 'జల్ జంగల్ జమీన్' అనే నినాదాన్ని నిజం చేస్తున్నారు. పినపాక నియోజకవర్గంలోని మారుమూల పల్లె కుర్నపల్లిలో నిరుపేద కుటుంబంలో 'రేగా' జన్మించారు. వానలు కురిస్తే వారాల తరబడి జలదిగ్బంధంలో ఉండే చిన్న పల్లె అది. అక్కడి మనుషుల జీవన వ్యథలను చూస్తూ పెరిగారు. అప్పుడే చదువుపై శ్రద్ధ పెట్టారు. ఆశ్రమ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించారు. అప్పటి నుంచి యువతలో సామాజిక చైతన్యం కల్పిస్తూ.. సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే కాంతారావుకు యూత్‌లో యమ క్రేజ్ ఉన్నది. ప్రతి పల్లెలో ఎంతో మందిని బాబాయ్, పిన్ని.. అంటూ వరుసలు పెట్టి పిలిచేంత సాన్నిహిత్యం ప్రజలతో రేగాకు ఏర్పడింది.

2009లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి విజయం సాధించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 2018లో జరిగిన ఎన్నికల్లోనూ గెలుపొందారు. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని భావించి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయన ప్రతిభను గుర్తించిన సీఎం కేసీఆర్.. ప్రభుత్వ విప్‌గా అవకాశమిచ్చారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పినపాక అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. గెలుపు ఖాయమనే దీమాతో ఉన్నారు.



• అందరికీ అండగా..

కాంతారావు సోదరుడి పేరిట 'రేగా విష్ణు చారిటబుల్ ట్రస్ట్'ను స్థాపించారు. 2 వేల మంది నిరుద్యోగులకు వివిధ యూనివర్సిటీలల్లో ఉచిత కోచింగ్ ఇప్పిస్తున్నారు. వెయ్యి మందికి పైగా వృద్ధులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. కరోనా సమయంలో సొంత ఖర్చులతో వేలాది మందికి నిత్యావసరాలు పంపిణీ చేశారు. గోదావరి వరదలొస్తే రోజుల తరబడి ఆశ్రయమిచ్చి... నిర్వాసితుల ఆకలిని తీర్చారు. మణుగూరులో గ్రంథాలయం నిర్మించి ఎంతోమందికి విజ్ఞానాన్ని పంచుతున్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేక ఎంబీబీఎస్‌ను మధ్యలోనే వదిలేసే పరిస్థితి వస్తే.. సొంత ఖర్చులతో చదివిస్తున్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా తానున్నానంటూ.. ఆదుకుంటున్నారు.

# మము బ్రోవని.. సీతక్క

## ప్రచారమే తప్ప.. ప్రగతిపై దృష్టి లేదు

ములుగు ముచ్చట

ములుగు ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచారు దనసరి అనసూయ(సీతక్క). సోషల్ మీడియాలో ఆమె సెలబ్రిటీ. సెల్ఫ్ పబ్లిసిటీ చేసుకోవడంలో ఆమె ట్రెండ్‌సెట్టర్. వెయ్యి రూపాయల సేవ చేసి లక్ష రూపాయల ప్రచారం చేసుకోగలిగిన నైపుణ్యం సీతక్క సొంతం. అయితే, సోషల్ మీడియాను వదిలి క్షేత్రస్థాయికి వెళ్లి చూస్తే ములుగుకు సీతక్కచేసింది ఏమీకనిపించదు.

> ఎమ్మెల్యేగా సీతక్క విఫలమైనా కేసీఆర్ ప్రభుత్వం మాత్రం ములుగు ప్రజల్లో వెలుగులు నింపింది. ములుగును జిల్లాగా మార్చింది. గిరిపుత్రులకు మౌలిక వసతులు కల్పించింది. పోడు భూములకు పట్టాలు ఇచ్చి అండగా నిలిచింది. ఇప్పుడు ములుగు మారుమూల జిల్లా కాదు. మాడల్ జిల్లా.



పోడు భూముల పట్టా పాస్ పుస్తకంతో సీతక్క తల్లిదండ్రులు

ఆధ్యాత్మికంగా, చారిత్రకంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ గత పాలకులు ములుగును చిన్నచూపు చూశారు. మేడారం జాతరప్పుడు తప్ప మిగతా సమయాల్లో ఈ ప్రాంతం వాళ్లకు గుర్తుకొచ్చేది కాదు. ప్రస్తుత ఎమ్మెల్యే సీతక్క రెండుసార్లు గెలిచినా ఆమె నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిసారించలేదన్న విమర్శలు ఉన్నాయి. దశాబ్దాల సమస్యలకు బీఆర్ఎస్ ప్రభుత్వం రాకతో పరిష్కారం లభిస్తున్నది. విద్య, వైద్యం, రవాణా అన్ని రంగాల్లోనూ మార్పు స్పష్టంగా కనిపిస్తున్నది.

### • చేరువైన పరిపాలన

> కేసీఆర్ ప్రభుత్వం ములుగు పట్టణం కేంద్రంగా ములుగు జిల్లాగా ఏర్పాటుచేసింది. 60 ఎకరాల్లో రూ.63.5 కోట్లతో అత్యద్భుతంగా నిర్మితమవుతున్న సమీకృత కలెక్టరేట్ భవనం ఇప్పుడు జిల్లాకు తలమానికంగా నిలువనుంది. దాని పక్కనే విశాల ప్రాంగణాల్లో ఎస్పీ కార్యాలయం, జిల్లా పరిషత్తు కార్యాలయం, కోర్టు భవనం, మినీ స్టేడియం రూపుదిద్దుకుంటున్నాయి. పురుగు పుట్రా కరిస్తే వైద్యం కోసం మైళ్లు ప్రయాణించే పరిస్థితులున్న ములుగు ప్రాంతంలో ఇప్పుడు ప్రభుత్వం మెడికల్ కాలేజీని నిర్మిస్తున్నది. దీనికి అనుబంధంగా 300 పడకల ప్రభుత్వ దవాఖానను నిర్మిస్తున్నది. ఇది పూర్తయితే గిరిజనులకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందుతాయి.

**సీతక్క సొంత గ్రామంలో..**

ములుగు పరిధిలోని జగ్గన్నపేట ఎమ్మెల్యే సీతక్క స్వగ్రామం. సొంతూరుకూ ఆమె చేసిందేమీ లేదన్న విమర్శలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.4కోట్లతో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను కార్పొరేట్ స్కూల్ తరహాలో అభివృద్ధి చేసింది. పాఠశాలకు జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసింది. రూ.18లక్షలతో జగ్గన్నపేట గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించింది. అంతేకాదు ములుగులో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటైంది. నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలను నిర్మాణాలు జరుగుతున్నాయి. రూ.2 కోట్లతో ములుగు జిల్లా కేంద్రంలో ఆడిటోరియం, గిరిజన భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించారు. రూ.10కోట్లతో ములుగు, మంగపేట మార్కెట్ యార్డులలో గోదాంల నిర్మాణం జరిగింది. వివిధ మండలాల్లో పెద్ద ఎత్తున డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ప్రజలకు గూడు కల్పించారు. రూ.8 కోట్లతో మాతా శిశు సంరక్షణ కేంద్రాలను నిర్మించారు.

**పోడు గోడు తీరెన్**

దశాబ్దాలుగా పోడు భూములను సాగు చేసుకుంటున్నా హక్కులు లేక ఇబ్బంది పడ్డ గిరిజనులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలిచింది. ములుగు జిల్లాలో 17,456 మంది పోడు రైతులకు 24,430 ఎకరాలకు సంబంధించిన పట్టాలను పంపిణీ చేసింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే సీతక్క తల్లి దండ్రులు యాభై ఏండ్లుగా సాగు చేస్తున్న ఎకరం 17 గుంటల పోడు భూమికి సైతం పట్టా అందుకున్నారు.





సీతక్క గ్రామంలో బీఆర్ఎస్ సర్కారు నిర్మించిన బాలికల ఆశ్రమ కళాశాల

### • పర్యాటకం భళా

ములుగుకు పర్యాటక సొబగులు దిద్దింది బీఆర్ఎస్ ప్రభుత్వం. రూ.15కోట్లతో గట్టమ్మ, మేడారం, మల్లూరు, తాడ్వాయిల్లో హరిత హోటళ్లను నిర్మించింది. లక్నవరం సరస్సు దగ్గర రూ.6 కోట్లతో కాటేజీలను కట్టించింది. నియోజకవర్గం పరిధిలోని ఆధ్యాత్మిక ప్రదేశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నది.



### • కేసీఆర్ కాలనీ

ఎమ్మెల్యే సీతక్క పట్టించుకోకపోయినా కేసీఆర్ ప్రభుత్వం మాకు గూడు కల్పించింది. నాకు మల్లూరులో డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు వచ్చింది. మా ఊర్లో నాతో పాటు ఇల్లు లేని మరో 66మందికి ప్రభుత్వం ఇండ్లు వచ్చాయి. కేసీఆర్ చేసిన మేలును ఎప్పటికి మర్చిపోవద్దనే ఉద్దేశంతో మా కాలనీకి కేసీఆర్ కాలనీ అని పేరు పెట్టుకున్నం.

-తాటి లింగయ్య, మల్లూరు

▪ సామాన్యుడి మాట

## • సారు సల్లంగుండాలె.. పాలన పాతికేండ్లుండాలె




పాతికేండ్ల నుంచి ఇస్త్రీ చేస్తున్న. బొగ్గుతోటి చేసేటప్పుడు పెట్టె లేవట్టుడు, ఊదుడు బాధలుండేది రెక్కలు నొచ్చేది. కరీంనగర్, జగిత్యాల పోయి బొగ్గులు కొనుక్కొని వచ్చేది. ఒక్కోపాలి బొగ్గులు దొరక్కపోతే అక్కడనే రోడ్ల పక్కన పడుకునేది. బొగ్గులతోటి బాగ ఇబ్బంది అయింది. బొగ్గు దొరక్కుంటే రేటు పెంచుతుండె. బొగ్గులు లేక షాప్ బంద్ చేసుకునేటోళ్లం. ఒక అయిదేండ్ల నుంచి కేసీఆర్ సార్ ఫ్రీ కరెంట్ ఇస్తుండు. మేం చిన్నగ కరెంటు పెట్టెలు తెచ్చినం. పని అల్కగైంది.

**మాకు** ఇరవై నాలుగు గంటలు కరెంటు ఉంది. స్విచ్ ఆన్ జేసుడు. ఇస్త్రీ జేసుడు. అర్ధ రాత్రి అయినా ఇస్త్రీ చేయమని వస్తె చేసిస్తం. బొగ్గుల పెట్టెతోని వేడి తెలువకపోవు. ఏక్ దమ్ వేడి అయ్యి పట్టు చీరలు కాలేది. మాకు ఫైన్లు పడేది. ఇప్పుడు పని కరెక్ట్ గుంది. ఇప్పుడు పట్టు చీర ఇస్త్రీ చేసేటప్పుడు అరేంజ్‌మెంట్ చేసుకుంటున్నం. బొగ్గుతోటి ఇస్త్రీ చేసినప్పుడు రోజుల ఎనిమిది గంటలు పట్టేది. కరెంటుతోని అయిదు గంటల్లోనే అయితంది. అయిదు గంటలల్ల నాలుగైదు సంచులు చేస్తున్నం. అప్పట్ల రెండు సంచులు కాకపోవు. మాకు గిరాకీ మంచిగ అయితంది. ఇప్పుడు పైసలు మంచిగొస్తున్నయ్. కరోనా అప్పుడు షాపులు బంద్ ఉండె. ఎవలూ బయటికెల్లుడు లేదు. ఇస్త్రీ చేసుడు లేదు. కరోనా అయిపోయాక కొంచెం కొంచెం కోలుకుంటున్నం. ఈ సంవత్సరం తెలంగాణ గవర్నమెంట్ లక్ష రూపాయలు లోన్ ఇచ్చింది. దానితోని రంగులేసే పనులు, లాండ్రీ షాపు మెషిన్లు కొనుక్కుంటున్నం. కేసీఆర్ సార్ అన్నివిధాల ఆదుకుంటుండు. సార్ జేయబట్టే ఎప్పటిలెక్క అయిపోయినం. పిల్లల్ని సదివిపిచ్చుకుంటున్నం. ఆనందంగ ఉన్నం. మాకు ఏదంటే అది అయితంది. ఇంకా పాతికేండ్లు కేసీఆర్ సారే సీఎంగా ఉండాలె.

- గునపర్తి సత్యనారాయణ, ధర్మపురి